క్లుప్తంగా

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


రైతులకు పరికరాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

ఆదిలాబాద్‌టౌన్: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని లోటస్ అగ్రో ఏజెన్సీ ద్వారా చిన్న, సన్నకార రైతులకు వ్యవసాయ పనిముట్లు అందజేశారు. సీఎస్ఆర్ఎస్ కింద నమోదు చేసుకున్న రైతులకు తక్కువ ధరలో వ్యవసాయ పరికరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తక్కువ ధరతో నాణ్యమైన పరికరాలను అందించాలనే ఉద్దేశంతో లోటస్ అగ్రో ఏజెన్సీ ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీధర్ చౌహాన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీశ్, కౌన్సిలర్ పందిరి భూమన్న, గంగారెడ్డి, గంద్రత్ సంతోశ్, తదితరులు పాల్గొన్నారు.

ఇంకుడుగుంతల నిర్మాణం చేపట్టాలి


పనులు ప్రారంభిస్తున్న అధికారులు

ఇంద్రవెల్లి: వర్షపు నీరు వృథాకాకుండా ఇంకుడుగుంతల నిర్మాణం చేపట్టాలని డీఆర్‌డీవో కిషన్ అన్నారు. బుధవారం మండలంలోని ముత్నూర్ గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణానికి భూమిపూజ చేసి, పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షపు నీరు ఇంకుడు గుంతల్లోకి వెళ్లే విధంగా నిర్మాణం చేయాలన్నారు. నీరు భూమిలోకి ఇంకిపోయే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీపీవో శ్రీనివాస్, సర్పంచ్ తుంరం బాగుబాయి, ఈజీఎస్ ఏపీవో శ్రీనివాస్, టీఏలు సంతోశ్ జైస్వాల్, గణేశ్, ప్రకాష్, ఎఫ్ఏలు విఠల్, పెందోర్ చందు పాల్గొన్నారు.

గోరింటాకు సంబురాలు


గోరింటాకు పెట్టుకున్న చిన్నారులు

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా కేంద్రంలోని సుందరయ్యనగర్ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం గోరింటాకు సంబురాలు నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ రాధ విద్యార్థులకు గోరింటాకు పెట్టారు. ఆమె మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయాలను పిల్లలకు తెలియజేసేలా ఈకార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. శ్రావణ మాసంలో గోరింటాకు సంబురాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు.

పాఠశాలలో మాక్‌పోలింగ్

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో బుధవారం మాక్‌పోలింగ్ నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలు తలపించే విధంగా ఎన్నికల ప్రక్రియను చేపట్టారు. నామినేషన్, బ్యాలెట్ బాక్సుల ఏర్పాటు, ఓటింగ్, అభ్యర్థులకు గుర్తులు కేటాయించారు. పాఠశాలలో హెడ్ గర్ల్, హెడ్ బాయ్ పోస్టులకు ఎన్నికలు జరిగాయి. విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకొని తమ నాయకుడిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కమలాకర్, వైస్ ప్రిన్సిపాల్ స్వరూప, ఉపాధ్యాయులు ప్రత్యుషరెడ్డి, జగదీష్, రాహుల్, లక్ష్మి, శ్వేత, ప్రభాకర్, రమేశ్ పాల్గొన్నారు.

స్వీపర్లకు కనీస వేతనం చెల్లించాలి


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న స్వీపర్లు

కైలాస్‌నగర్: ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లకు రూ.27 వేల కనీస వేతనం చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.మల్లేష్ డిమాండ్ చేశారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్వీపర్లు కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ధర్నాకు మద్దతు తెలిపారు. ఏళ్లుగా చాలీచాలనీ వేతనాలతో పనిచేస్తూ.. పాఠశాలలను శుభ్రంగా ఉంచుతున్న స్వీపర్లను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రూ.4వేలు మాత్రమే చెల్లిస్తూ.. వెట్టిచాకిరి చేయించుకోవడం అన్యాయమన్నారు. స్వీపర్లు చేస్తున్న పోరాటానికి తమ పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, తదితరులు పాల్గొన్నారు.

ఊరటనిచ్చిన వర్షం

- అన్నదాతల్లో ఆనందం
- వ్యవసాయ పనుల్లో బిజీబిజీ


విత్తనాలు వేస్తున్న రైతులు

ఆదిలాబాద్‌రూరల్: ఆదిలాబాద్ రూరల్ మండలంలో వానాకాలంలో పత్తి, కంది, సోయాబీన్ పంటలు సాగు చేస్తారు. మొత్తం మండలంలోని సుమారు 35వేల ఎకరాల నుంచి 38 వేల వరకు వివిధ పంటలు సాగవుతాయి. ప్రతీ సంవత్సరం ఖరీఫ్‌లో రైతులు జూన్ మొదటి వారంలో విత్తనాలు వేసేవారు. కాని ఈఏడాది వారం, పది రోజుల పాటు వర్షాలు ఆలస్యంగా రావడంతో అన్నదాతలు విత్తనాలను ఆలస్యంగా వేశారు. గత నెల 22న మొదటిసారి వర్షం కురవడంతో అన్నదాతలు విత్తనాలను వేసుకున్నారు.

మూడు రోజులైతే..

నీటి సౌకర్యం ఉన్న రైతులు జూన్ మొదటి వారంలోనే విత్తనాలను వేసుకున్నారు. వర్షాధారంపై ఆధారపడి పంటలను సాగు చేసే వారు మండలంలో అధికంగా ఉన్నారు. గత నెల 22న వర్షం కురవడంతో విత్తనాలను వేసుకున్నారు. అనంతరం వర్షం కురవకపోవడంతో రైతులు ఆందోళన చెందారు. మంగళవారం కురిసిన వర్షంతో రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరో రెండు, మూడు రోజులు వర్షం కురవకపోతే మళ్లీ విత్తనాలు విత్తుకోవాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు.

రైతన్నలు బిజీబిజీ..

మంగళవారం కురిసిన వర్షంతో రైతన్నలు బుధవారం ఉదయం 7 గంటలకే వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. మొలకెత్తాని చోట మళ్లీ విత్తనాలు వేశారు. గతంలో విత్తనాలు వేయని మరికొంత మంది రైతులు విత్తనాలు వేశారు. ఏక కాలంలో రైతులు వారి వ్యవసాయ పొలాల్లో విత్తనాలు వేయడంతో కొన్ని గ్రామాల్లో కూలీలు కొరత ఏర్పడింది.

వర్షం కురవకపోతే ఇబ్బందే..



ఈఏడాది వానాకాలం సాగు కొంత ఆలస్యం అయింది. గత నెలలో 22న కురిసిన వర్షానికి చాలా మంది రైతులు విత్తనాలు వేసుకున్నారు. అప్పటి నుంచి వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. మంగళవారం కురిసిన వర్షానికి రైతన్నలకు మేలు జరిగింది. మూడు రోజులు వర్షం కురవకపోతే రైతులకు ఇబ్బంది తప్పదు.

– అష్రఫ్, వ్యవసాయాధికారి, ఆదిలాబాద్ రూరల్

మున్సిపల్ కమిషనర్‌ను సస్పెండ్ చేయాలి

- బీజేవైఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముట్టడి
- అరెస్ట్ చేసిన పోలీసులు


బీజేవైఎం నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు

కైలాస్‌నగర్: ఎమ్మెల్యే జోగు రామన్న జన్మదిన వేడుకలను అధికారికంగా నిర్వహించేలా కార్మికులపై ఒత్తిడి తెచ్చిన మున్సిపల్ కమిషనర్ శైలజను వెంటనే సస్పెండ్ చేయాలని బీజేవైఎం నాయకులు డిమాండ్ చేశారు. కమిషనర్ వైఖరిని నిరసిస్తూ.. బుధవారం మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. కార్యాలయంలోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఇరువురి మధ్య తోపులాట జరిగింది. నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నాయకులు మాట్లాడుతూ.. కమిషనర్‌కు ఎమ్మెల్యేపై అభిమానముంటే బీఆర్ఎస్ కండువా కప్పుకోవాలన్నారు. కార్మికులు, ఉద్యోగులపై వేధింపులకు పాల్పడటం సరికాదన్నారు. అధికార పార్టీ కార్యకర్తగా వ్యవహరిస్తున్న కమిషనర్‌ను సస్పెండ్ చేయాలని, లేదంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు సూర్యకిరణ్, శివగౌడ్, రాకేశ్, గోపి, శివ, సాయి, నిఖిల్, అర్జున్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలుగా వ్యవహరిస్తున్న అధికారులు

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్


మాట్లాడుతున్న పాయల్ శంకర్

ఆదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్ బీఆర్ఎస్ కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం మాట్లాడారు. మంగళవారం జరిగిన ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులు తప్పనిసరిగా పాల్గొనాలని హుకుం జారీ చేయడం చూస్తుంటే అధికార పార్టీ కార్యకర్తగా అనుమానం కలుగుతుందన్నారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీ అక్రమాలకు అడ్డగా మారిందని, ఎన్నో అవకతవకలు జరుగుతున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. అలాగే జిల్లా క్రీడా సంస్థ విద్యార్థులకు ఎమ్మెల్యే మాస్కులు వేసి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని మండిపడ్డారు. దీనికి బాధ్యులైన డీవైఎస్‌వోను విధుల నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు జోగు రవి, దయాకర్, మయూర్ చంద్ర, భీంసేన్ రెడ్డి, ముకుంద్ రావు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజల అసంతృప్తి

బేల: బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షుడు పాయల్ శంకర్ అన్నారు. బుధవారం ఇంటింటికీ బీజేపీ నినాదంతో మండల కేంద్రంలోని మార్కెట్ కూడలిలో, వారసంతలో పర్యటించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన జోగు రామన్న ఆదిలాబాద్ అభివృద్ధికి, ప్రజలకు చేసేందేమి లేదన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దత్తా నిక్కమ్, బోనిగిరివార్ గణేశ్, బర్కాడే రాము, పోత్రాజ్ నవీన్, గజానన్, తదితరులు పాల్గొన్నారు.

వివాదాస్పదంగా ఇళ్ల స్థలాలు

- 2007లో 584 మందికి కేటాయింపు
- అదేస్థలం కోసం మళ్లీ దరఖాస్తుల స్వీకరణ
- ఆందోళనకు సిద్ధమవుతున్న పాత లబ్ధిదారులు


ఇళ్ల స్థలాల కోసం కేటాయించిన ప్రభుత్వ స్థలం

ఇచ్చోడ: మండల కేంద్రంలోని భీమన్న గుట్ట ఇంటి స్థలాల పంపిణీ వివాదాస్పదం అవుతోంది. గతంలో పంపిణీ చేసిన లబ్ధిదారులకు కాకుండా, అడేగామ(కె) పంచాయతీ పరిధిలో గ్రామ ప్రజల నుంచి కొత్తగా ఇంటిస్థలాల కోసం దరఖాస్తులు స్వీకరించడంతో వివాదం మొదలైంది. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అధికార పార్టీ నాయకులు కొంత మంది భీమన్న గుట్ట వద్ద ఇంటి స్థలాల పంపిణీలో రాజకీయం చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. రానున్న రోజుల్లో వివాదం మరింత ముదిరే అవకాశం ఉంది. గతంలో ఇంటి స్థలాలు కేటాయించిన లబ్ధిదారులు ఆందోళనకు సిద్ధమవుతున్నారు. 2007లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భీమన్న గుట్ట వద్ద 46 సర్వే నంబర్‌లతో 24 ఎకరాల అసైన్డ్ భూమిని, ఇచ్చోడ మండల కేంద్రానికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల వర్గాలకు 584 మంది లబ్ధిదారులకు పంపిణీ చేసింది.

నూతన దరఖాస్తుల స్వీకరణ..

గతంలో పంపిణీ చేసిన ఇంటి స్థలాల కోసం నూతనంగా అడేగామ(కె) పంచాయతీ పరిధిలో అడేగామ(కె) అడేగామ(కె)కాలనీ, గుబ్బ గ్రామాల ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. దీంతో గతంలో ఇంటి స్థలాలు కేటాయించిన లబ్ధిదారులు ఆందోళనకు సిద్ధమవుతున్నారు. అర్హులైన వారికి ఇంటి స్థలాలు మంజూరు చేశారని, ప్రసుతం తమను కాకుండా ఇతరులకు కేటాయిస్తే ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నారు. భీమన్న గుట్ట ఇంటి స్థలాల కేటాయింపు వ్యవహారం వివాదస్పదం కానుంది. మరొకసారి సర్వే నిర్వహించి ఇంటి స్థలాలను కేటాయించాలని పాత లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు.

సమ్మె విజయవంతం చేయండి

ఎదులాపురం: గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 6నుంచి చేపట్టనున్న జీపీ కార్మికుల నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్‌సింగ్ కోరారు. జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో బుధవారం మాట్లాడారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, స్వీపర్లకు రూ.15,600, కారోబార్లకు రూ.19,500 చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ చట్టాలు కచ్చింతంగా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సుభాష్, అశోక్, రవి, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను అవమానించారు

బోథ్: సొనాల మండల విజయోత్సవ సంబురాల్లో అంబేద్కర్‌ను అవమానించారని దళిత సంఘం నాయకులు మండిపడ్డారు. ర్యాలీలో పాల్గొన్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న, మాజీ ఎంపీ నగేశ్, నేరడిగొండ జెడ్పీటీసీ అనిల్ జాదవ్, ఎంపీపీ తుల శ్రీనివాస్‌లు అంబేద్కర్ విగ్రహానికి, శివాజీ విగ్రహానికి పూలమాలలు వేయలేదన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే తెలంగాణ ఏర్పడిందని, నాయకులకు రిజర్వేషన్లు దక్కుతున్నాయన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి రమేశ్, భీంరావు పాటిల్, అమృత్ రావ్ పాటిల్, రాజారాం, ఆనంద్ రావ్, మునేశ్వర్ సోమన్న, జక్కుల రవి పాల్గొన్నారు.

గ్రామస్తుల సంబురాలు కాదు.. పార్టీ సంబురాలు

బోథ్: సొనాల విజయోత్సవ ర్యాలీని గ్రామస్తులందరూ కలిసి ఏర్పాటు చేస్తే, బీఆర్ఎస్ నాయకులు తామే ఏర్పాటు చేసినట్లుగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు శేఖర్ రెడ్డి విమర్శించారు. 75 రోజులుగా గ్రామస్తులందరూ దీక్షలు చేపడితే ఏ ఒక్క నాయకుడు రాలేదన్నారు. దీక్షలకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సాజిద్‌ఖాన్, ఆడె గజేందర్‌లు మద్దతు పలికారన్నారు. సభలో ఆడె గజేందర్‌ను మాట్లాడనివ్వకపోవడం ఆగ్రహం వ్యక్తం చేశారు.

పనులు ప్రారంభం

నేరడిగొండ: మండలంలోని కుంటాల(కె), కుంటాల(బి) గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను బుధవారం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ప్రారంభించారు. కుంటాల(కె) గ్రామపంచాయతీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జెడ్పీటీసీ అనిల్ జాదవ్ హాజరయ్యారు. అక్కడ ఎడ మొహం, పెడ మొహంతోనే కనిపించారు. అనంతరం కుంటాల(బి) గ్రామంలో ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే వెళ్లగా.. జెడ్పీటీసీ హాజరుకాలేదు. అనంతరం మండల కేంద్రంలోని సూర్యగార్డెన్‌లో పోడు పట్టాల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

ఇచ్చోడ: ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) రాష్ట్ర కమిటీ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొడప నగేశ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మాట్లాడారు. ఈనెల 9న మంచిర్యాల పట్టణ కేంద్రంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తుడుందెబ్బ అనుబంధ సంఘాలు, విద్యార్థి, నిరుద్యోగ, రైతు, కార్మిక సంఘాల నాయకులు హాజరు కావాలని కోరారు.

విద్యాభివృద్ధికి ప్రత్యేక కృషి


మాట్లాడుతున్న ఎంపీపీ ప్రీతం రెడ్డి

ఇచ్చోడ: విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గుండాల ప్రాథమిక పాఠశాల్లో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేశారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీటీసీ మోబిన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి


మాట్లాడుతున్న జీసీడీవో మెస్రం ఛాయ

తలమడుగు: విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిచాలని జీసీడీవో మేస్త్రం ఛాయ అన్నారు. బుధవారం మండలంలోని ఉమ్రీ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ.. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి, వారిని ఏ,బీ,సీ,డీ గ్రుపులుగా విభజించి ప్రత్యేక బోధన చేయాలన్నారు. పదో తరగతిలో 10 జీపీఏ సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేశారు. మధ్యాహ్న భోజనం, పిల్లల ఆరోగ్య రికార్డులు, హాజరు శాతం పరిశీలించారు. ఆమె వెంట హెచ్ఎం, సరస్వతి, సిబ్బంది ఉన్నారు.

కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకువస్తాం


కరపత్రాలు పంపిణీ చేస్తున్న నరేష్ జాదవ్

నేరడిగొండ: కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకువస్తామని ఏఐసీసీ సభ్యులు నరేశ్‌జాదవ్ అన్నారు. గడపగడపకూ కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని వాంకిడి, నారాయణపూర్, ఆరెపల్లి, ధార్మికనగర్, ఇస్పూర్, గొలిగూడ గ్రామాల్లో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ ప్రవేశపెట్టే పథకాల గురించి వివరించారు. కాంగ్రెస్ వచ్చాక రూ.2 లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి రూ. 5లక్షల సాయం చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో ఆదరించాలని కోరారు. బోథ్ నియోజకవర్గ నాయకులు కుమ్రం కోటేశ్, జాదవ్ వసంత్ రావు, ఆడే వసంత్ రావు, మల్యాల కరుణాకర్, మల్లేష్ యాదవ్, నాగ్‌నాథ్, ఆసిఫ్‌ఖాన్, ఎరడ్ల చంద్రశేఖర్ గౌడ్, చౌహాన్ రవీందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక..

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని బొక్కల్‌గూడ కాలనీకి చెందిన పలువురు యువకులు బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. వీరికి నాయకుడు కంది శ్రీనివాస్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమావ్యక్తం చేశారు. కార్యక్రమంలో వసీమ్, షకీల్, అర్బాన్, చరణ్‌గౌడ్, ఆసిఫ్, షఫీ, సంతోశ్, అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్: బీఆర్ఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు భరత్ వాగ్మారే కాంగ్రెస్‌లో చేరారు. బుధవారం హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన వెంట డీసీసీ జిల్లా అధ్యక్షుడు సాజిద్ ఖాన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేశ్ ఉన్నారు.

ఏకకాలంలో రుణమాఫీ..

బేల: కాంగ్రెస్ అధికారంలో రాగానే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని జిల్లా కాంగ్రెస్ నాయకుడు కంది శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం గడపగడపకూ కాంగ్రెస్‌లో భాగంగా మండలంలోని సాంగిడి, కొత్త సాంగిడితో పాటు జైనథ్ మండలంలోని ఉమ్రి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతినెల రూ.4వేల నిరుద్యోగ భృతి, 18ఏళ్లు నిండిన ఆడపిల్లలకు ఎలక్ట్రికల్ స్కూటీ, రూ.500లకే వంటింటి గ్యాస్ సిలిండర్ అందజేస్తామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఫైజుల్లాఖాన్, మాజీ జెడ్పీటీసీ నాక్లే రాందాస్, ఎండీ అఖిల్, దివాకర్‌రెడ్డి, మడావి చంద్రకాంత్, అవినాష్, తాక్రే విపిన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి

నేరడిగొండ: కాంగ్రెస్‌తోనే దేశం అభివృద్ధి చెందుతుందని టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు వన్నెల అశోక్ అన్నారు. గడపగడపకూ కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా బుధవారం రోల్‌మామడ, గుత్పాల, యాపల్‌గూడ గ్రామాల్లో పర్యటించారు. అధికారంలోకి వస్తే రైతులకు రూ.2లక్షల రుణమాఫీతో పాటు నిరుపేదలకు రూ.5 లక్షలతో ఇంటి నిర్మాణానికి సాయం చేస్తామన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు కుంట ప్రవీణ్ రెడ్డి, ఎరడ్ల చంద్రశేఖర్, రాం లక్ష్మణ్‌గౌడ్, లక్ష్మిపతి, రాజవల్లి, వెంకటేశ్ పాల్గొన్నారు.

గిరిజనుల జీవితాల్లో వెలుగులు

- బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు


బజార్‌హత్నూర్: పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

నేరడిగొండ: సీఎం కేసీఆర్ పాలనలో గిరిజనుల జీవితాల్లో వెలుగులు నిండాయని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని సూర్యగార్డెన్‌లో గిరిజనులకు పోడు భూముల పట్టాలను జెడ్పీటీసీ అనిల్ జాదవ్‌తో కలిసి పంపిణీ చేశారు. పోడు భూములకు తక్షణమే రైతుబంధు, రైతు బీమా వర్తించేలా సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రూ.4వేల పింఛన్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. 865 మంది గిరిజనులకు పోడు పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, తహసీల్దార్ పవన్‌చంద్ర, ఎంపీడీవో అబ్దుల్ సమద్, ఎంపీవో శోభన, ఏటీడబ్ల్యూవో సౌజన్య, సర్పంచ్ పెంట వెంకటరమణ, నారాయణసింగ్, దావుల భోజన్న, అంబేకర్ పండరి, శివారెడ్డి, సాబ్లే నానక్‌సింగ్, రాథోడ్ కమల్‌సింగ్, సాబ్లే ప్రతాప్‌సింగ్, దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: సీఎం కేసీఆర్ పోడు భూములకు పట్టాలు అందించి గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపారని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో 654 మందికి పోడుభూముల పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మల్లేపూల నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రుక్మాన్‌సింగ్, తహసీల్దార్ సోము, ఎంపీడీవో చౌహాన్ రాధ, కానిందే రాజారాం, ఏటీడీవో సౌజన్య, నర్సారెడ్డి, పరచ లావణ్య, సాయన్న పాల్గొన్నారు.

నేరడిగొండ: మండల కేంద్రంలో పోడు భూముల పట్టాలను బుధవారం గిరిజనులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పట్టాలు పొందిన వారు సంతోషం వ్యక్తం చేశారు. పోడు పట్టాల కోసం ఎన్నో రోజులు ఎదురుచూశామని, తమ ఆశ నెరవేరిందని సంబురపడ్డారు.

ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును కలిసిన రాథోడ్ పార్వతి

నేరడిగొండ: మంథని ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధర్ బాబును హైదరాబాద్ ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లోని కార్యాలయంలో బుధవారం రాథోడ్ పార్వతి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. బోథ్ నియోజకవర్గంలోని స్థితిగతులు, వారి స్వచ్ఛంద సంస్థ ద్వారా చేపడుతున్న పలు సేవ కార్యక్రమాల గురించి వివరించారు. బోథ్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్నానని, రాజకీయంగా వారి కుటుంబ నేపథ్యం, విద్యావంతురాలు, కాంగ్రెస్ కోసం గ్రూప్‌వన్ స్థాయి ఉద్యోగాన్ని వదులుకొని వచ్చానని తెలిపారు. ఇప్పటివరకు బోథ్ నియోజకవర్గం నుంచి స్థానిక మహిళలు ఎవరూ ధైర్యం చేసి ముందుకురాలేదని, మొదటిసారిగా తాను ముందుకు వస్తున్నానని పేర్కొన్నారు. ఆమె వెంట సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం తెలంగాణ విభాగం ఉపాధ్యక్షుడు భానోత్ కర్ణ ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

ట్రెజరీశాఖ డీడీకి సన్మానం

కైలాస్‌నగర్: జిల్లా ట్రెజరీశాఖ నూతన డిప్యూటీ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.హరికను ఆదిలాబాద్ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. ఆశాఖ కార్యాలయంలో ఆమెను మర్యాద పూర్వకంగా కలిసిన సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.శశికాంత్, ఎన్.దయాకర్‌రెడ్డి, ఎం.గంగాధర్, బాపురావు, దేవిదాస్, ఎస్.రాజవర్దన్, సత్యనారాయణ, దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థినికి సన్మానం

బోథ్: మండలంలోని పార్డి (కె) గ్రామానికి చెందిన మెస్రం నిరూపమ ట్రిపుల్‌ఐటీలో సీటు సాధించడంతో రైల్వే బోర్డు సభ్యులు జి.వి. రమణ సన్మానించారు. గొండు తెగకు చెందిన నిరూపమ ట్రిపుల్‌ఐటీ సీటు సాధించడం గర్వకారణమన్నారు. ఐటీడీఏ డైరెక్టర్ మెస్రం భూమన్న, తదితరులున్నారు.

విరాళం

బోథ్: మండల కేంద్రంలోని అయ్యప్ప సన్నిధానానికి నేరడిగొండ జెడ్పీటీసీ అనిల్ జాదవ్ రూ.30 వేల విరాళాన్ని బుధవారం అందజేశారు. భవిష్యత్‌లో మరింత సాయం అందిస్తామన్నారు. కార్యక్రమంలో జాదవ్ రఘువీర్, వాసు, చిట్టి, వినోద్, వినయ్, వినోద్, అనిల్ పాల్గొన్నారు.

మార్కెట్‌కమిటీ సెక్రటరీగా బాధ్యతల స్వీకరణ

బోథ్: బోథ్ మార్కెట్ కమిటీ నూతన సెక్రటరీగా దేవన్న బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇదివరకు సెక్రటరీగా విధులు నిర్వహించిన రాము బదిలీపై వెళ్లారు. కాగా నూతన సెక్రటరీకి మార్కెట్ కమిటీ చైర్మన్ రుక్మణ్ సింగ్ స్వీట్లు తినిపించారు. సూపర్‌వైజర్ గంగన్న, జయస్వామి, డైరెక్టర్ లోలపు పోశెట్టి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్నను బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు జ్ఞాపికను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట డీసీసీబీ అధ్యక్షుడు అడ్డి భోజారెడ్డి, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరాం జాదవ్, జంగిలి ప్రశాంత్, మెట్టు ప్రహ్లాద్ పాల్గొన్నారు.

ఐటీడీఏ పీవోను సన్మానించిన ఎంపీపీ

ఇంద్రవెల్లి: ఐటీడీఏ పీవోగా బాధ్యతలు చేపట్టిన పీవో చహత్ బాజ్‌పాయిను బుధవారం ఎంపీపీ పోటే శోభాబాయి ఐటీడీఏ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. మండలానికి సంబధించిన పలు సమస్యలను ఐటీడీఏ పీవో దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళ నాయకురాలు వెట్టి పార్వతిబాయి, పోటే సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.